రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## గ్యాస్ కనెక్షన్ల వివరాలు పక్కాగా నమోదు చేయాలి : అదనపు కలెక్టర్

**నవాబుపేట,ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** గ్యాస్ కనెక్షన్లకు సంబంధించిన వివరాలను తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం నవాబుపేట మండలంలోని నవాబుపేట చిట్టిగిద్ద దాతాపూర్‌లల్లో ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్లకు సంబంధించి అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ డేటా ఎం ట్రీలో ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పొందే విధంగా డాటా ఎంట్రీని చేపట్టాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్‌తో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



వివరాలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

## బాలికను వేధించిన టీచర్ ప్రకాష్

**ఆదిభట్ల ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** 8వ తరగతి చదువుతున్న బాలికపై పిఈటి టీచర్ లైంగిక వేధింపులు జరిపిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న బాలికపై అదే స్కూల్లో పీఈటిగా పని చేస్తున్న ప్రకాష్ కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. లైంగిక వేధింపులపై నెల రోజుల నుండి టీచర్ వ్యవహారాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా స్కూల్ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.స్కూల్ ముందు విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేయగా స్కూల్ ప్రిన్సిపల్ లేకపోవడంతో స్కూల్ యాజమాన్యం ఇక్కడ రాద్ధాంతం చేయొద్దని దురుసుగా ప్రవర్తించారు. దీంతో పోలీసులు పీఈటి టీచర్ ప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా ప్రకాష్‌ని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో స్కూల్ వద్ద కొద్దిగా ఉద్రిక్తత ఏర్పడింది.



చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

## వట్టిమీనపల్లిలో చోరీ

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ నర్సింలు

**నవాబుపేట,ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో భారీ చోరీ జరిగిన సంఘటన గురువారం రాత్రి మండల పరిధిలోని వట్టిమీనపల్లిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వికారాబాద్ డీఎస్పీ నర్సింలు సిఐ ఆంజనేయులు సిసిఎస్ సీఐ బలవంతయ్య, స్థానిక ఎస్ఐతో కలిసి సంఘటనా స్థలాన్ని గురువారం సందర్శించి చోరీ జరిగిన ఇం



చోరీ జరిగిన విధానాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ తదితరులు

టి పరిసరాలను పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన సుక్క మొళ్ల శేఖర్‌రెడ్డికి ఆరోగ్యం బాగులేకపోవడంతో కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌కు చికిత్స నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంటి తలుపులు తెరిచి ఉండడంలో పక్కింటి వాళ్లు శేకర్ రెడ్డి సమాచారం అందించడంతో ఇటికి చురుకున్న వారు విలువైన వస్తువులను చూసుకుని గోళ్ల మన్నారు.ఈ నేపథ్యంలో 38 తులాల విలువైన బంగారు ఆభరణాలు,40 తులాల వెండి ఆభరణాలు, 60 రూపాయల నగదును దోచుకెళ్లారు. పక్క ప్రణాళికతో ఈ చోరీకి పాల్పపడి ఉంటారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సిసి ప్యూటేజీలన సహితం పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఆధారాలు సేకరణ కూడా నిర్వహించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కార్గో పార్సిల్‌లో మిగిలిపోయిన వస్తువుల వేలం

#### వివరాలు వెల్లడించిన డిపో మేనేజర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త) :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షాద్‌నగర్ డిపో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్గో పార్సిల్ నందు గత కొంత కాలంగా మిగిలిపోయిన వస్తువులను వేలం వేస్తున్నట్లు డిపో మేనేజర్ గురువారం వెల్లడిం చారు. తేదీ 13న (మంగళవారం) ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించనున్నామని, మెడికల్ బాక్సులు, పోస్టర్లు, తదితర వస్తువులు, స్పేర్‌పార్ట్స్ ఉన్నాయని వాటన్నింటిని వేలం వేయబోతున్నట్లు మేనేజర్ తెలిపారు. వేలంలో పాల్గొనలనుకున్న వారు షాద్‌నగర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌శ్రీనివాస్‌ను 9154298615 సంప్రదించవచ్చునని ఆమె వివరించారు.

## ఆలయ భూమిలో నుంచి రోడ్డు వేయొద్దు

### ఆలయ ఛైర్మన్ మైసయ్యయాదవ్



కేశవరంలోని దేవాలయ భూమిలో నుంచి ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు వేస్తున్నారని నిలిపివేయాలని తహసీల్దార్ వాణిరెడ్డికి ఫిర్యాదు చేసిన ఆలయ ఛైర్మన్ మైసయ్యయాదవ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాయల భూమిలో నుంచి ప్రైవేట్ వ్యక్తులు జెసిబి పెట్టి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని వెంటనే పనులు నిలిపివేయాలని ఆ దేవాలయ ఛైర్మన్ మైసయ్యయాదవ్ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలం కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు చెందిన ఆలయ భూముల నుంచి ప్రైవేట్ వ్యక్తులు జెసిబి పెట్టి రోడ్డు ఏర్పాటుకు భూమి చదును చేస్తున్నారని అన్నారు. ఈ విషయం తెలుసుకుని వెంటనే మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డిని కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అయితే ముందుగ దేవాలయ భూమి నుంచి రోడ్డు ఏర్పాటు చేయకుండ ఆ పనులను వారు అడ్డుకున్నారు. ఆ తరువాత మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి వెంటనే రోడ్డు ఏర్పాటు చేయకుండ తగు చర్యలు తీసుకోవాలని ఆలయ ఛైర్మన్ మైసయ్య యాదవ్, మాజీ వార్డుసభ్యులు శ్రీశైలంయాదవ్‌లు కోరారు.

# ఆర్టీసీ.. కక్కుర్తి

- ఇరుకు బస్టాండ్‌లో దుకాణ సముదాయాలు
- ప్రయాణికుల సౌకర్యాలు గాలికి..
- సొమ్ముక్కొడిదీ, సోకొక్కడిదీ అన్న చందంగా ఆర్టీసీ తీరు
- కాసుల కోసం వెంపర్లాట
- పట్టుమని పది బస్సులు ఆగలేని దుస్థితి
- ఆర్టీసీ తీరును తప్పుబడుతున్న ప్రజలు




ఆమనగల్లు బస్టాండ్ కేంద్రం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆర్టీసీ అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేకుండా పోయింది. ఆదాయం కోసం వెంపర్లాడుతూ అభివృ ద్ధిపై ధ్యాస పెట్టలేక పోతున్నది. అభివృద్ధి దేవుడెరుగు ఉన్న కొద్దిపాటి స్థలాలను అద్దెలకు ధారదత్తం చేస్తూ ఆదాయం పెంచుకునేందుకు ఉవ్విరూళుతుంది. ప్రజా ప్రయోజనాల కోసం దాతలు ఆర్టీసీకీ స్థలం దానం చేస్తే వారి ఆశయాలకు తూట్లు పొడుస్తూ నేడు దుకాణాల సముదాయాలను పెంచుకుంటూ ఆర్టీసీ ఇష్టారీతిన వ్య వహరిస్తుంది. వివరాలలోకి వెళితే... నాల్గు మండలాల కు ముఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ నగరాన్ని తలపిస్తుంది. ఆమ నగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన ప్రజలు ఆమనగల్లు మండల కేంద్రంతో ఎప్పుడూ ముడిపడి ఉంటుంది. దీంతో తరచూ వేల సంఖ్యలో ప్రజలు ఆమనగల్లు బస్టాండ్‌ను ఆశ్రయిస్తుంటారు. రద్దీ దృష్ట్యా వివిధ డిపోలకు చెందిన వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రయాణికుల అవసరాలను తీరుస్తూ ఆర్టీసీకి ఆదాయం సమకూరుస్తున్నాయి. కాగా కాలనుగుణంగా బస్టాండ్ కేంద్రాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి కానీ ఆర్టీసీ తీరు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజల నుండి విమర్శలు ఎదుర్కుంటున్నది. అసలే ఇరుకుగా ఉన్న ఆర్టీసీ స్థలాన్ని లాభాపేక్ష కోసం దుకాణ సముదాయాలు నిర్మిస్తూ అద్దెలతో ఆదాయం పెంచుకుంటుంది. ప్రయా ణికుల సౌకర్యార్థం దశాబ్దాల క్రితం దాతల సహకా రంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించింది. కానీ దశాబ్దాల క్రితం నాడు నిర్మించిన కట్టడాలే తప్ప తిరిగి మరల ఎటువంటి అభివృద్ధి నిర్మాణాలు చేపట్టలేకపోయింది. వందల సంఖ్యలో బస్సు సర్వీసులు, వేల సంఖ్యలో ప్రయాణికులతో కిటకిటలాడే ఆమనగల్లు బస్టాండ్ పట్టు మని పది బస్సులు వస్తే నిలుపుకునే దుస్థితి దాపురించింది. ప్రయాణికులకు కావలసిన కూర్చీలు, త్రాగునీరు, క్యాంటీన్ వంటి సౌకర్యాలు కల్పించలేకపోయింది. ఆర్టీసీ స్థలం సరిహద్దుల గుండా చుట్టూ దుకాణాలు నిర్మించి అద్దెల పేరిట నెలకు లక్షల రూపాయాలు గుంజుతు న్నారు. ఆదాయం రుచి మరగడంతో బస్సులు నిలుపు స్థలంలో కూడా డబ్బాలు వేసి కిరాయిలకు ఇస్తున్నారు. ఎక్కడ స్థలం కనిపిస్తే అక్కడ డబ్బాలు వేయడం కిరా యిలకు ఇవ్వడం ఇదీ ఆమనగల్లు బస్టాండ్‌లో కనిపి స్తున్న దర్శనం. సరైన ఫ్లాట్‌ఫారాలు లేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి వచ్చిందంటే ప్రయాణికులు దాహార్తి తీర్చుకునేందుకు సౌకర్యాలు లేవు. కూర్చోడానికి ప్రయాణికులకు కుర్చీలు కరువు, నిలబడలేక, కూర్చోలేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బం దులు పడుతున్నారు. ఆకలి తీర్చుకోవడానికీ కూడా క్యాంటీన్ వసతులు లేకుండా పోయింది. అలాగే ద్విచ క్రవాహనాల అడ్డగోలు పార్కింగ్‌పై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రయాణికులు, సామాన్య ప్రజలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ప్రైవేటు వాహనాలు గం టల కొద్ది నిలిపి ఉంచడం బస్టాండ్‌లో మరో సమస్య ఎదురౌతున్నది. ఉన్నదే కొద్దిపాటి స్థలం, అందులో విచ్చల విడిగా దుకాణాలు నిర్మించుకుంటూ అద్దెలతో ఆదాయ వనరులు పెంచుకుంటున్న ఆర్టీసీపై ప్రజలు దుమెత్తిపోస్తున్నారు. బస్టాండ్ లోపల ప్రయాణికులకు నిలువ నీడ కల్పించవలసిన బాధ్యత నెరవేర్చాలని కోరుతున్నారు. పాలకులు పట్టించుకుని ఆర్టీసీ తీరును ఎండగట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



బస్టాండ్‌లోపల ఏర్పాటు చేసిన దుకాణాలు



అరకొర వసతుల మధ్య బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

## తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన జిల్లా అదనపు కలెక్టర్

### జిల్లా వ్యాప్తంగా తుది ఓటర్ల జాబితాలో 28లక్షల75వేల907మంది ఓటర్లు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న అధికారులు, పార్టీల ప్రతినిధులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

తుది ఓటర్ల జాబితాను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి విడుదల చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్షా సమావేశం జరిగింది. డిఆర్ఓ హిరిప్రియతో కలిసి ఆయన తుది ఓటర్ల జాబితాను వారి సమక్షంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రకారం నమోదులు, తొలగింపులు అనంతరం సవరించిన ఓటర్ల జాబితాను విడుదల చేయటం జరిగిందన్నారు. జిల్లాలో 28,75,907మంది ఓటర్లుగా నమోదు కావటం జరిగిందన్నారు. 10,264 మంది యువత కొత్తగా ఓటరు జాబితాలో చేరినట్లు ఆయన తెలిపారు. ఇందులో సర్వీస్ ఓటర్లు 715మంది, దివ్యాంగులు 26,207మంది, పురుషులు 14,83,448 మంది ఓటర్లు, మహిళలు 13,92,074మంది ఓటర్లుగ ఉన్నట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్స్ 385మంది ఓటర్లుగా, మొత్తం 28,75,907మంది ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. 80సంవత్సరాలు పైబడిన వారు వయోవృద్దులు, ,దివ్యాంగులు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ధరఖాస్తు చేసుకుంటే వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అన్నారు. మరణించిన వారి ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని పార్టీ ప్రతినిధులు కోరగ, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం తొలగించటం జరుగుతుందన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఈవిఎం, వివిప్యాట్లు ఫస్ట్ లేవల్ చెకింగ్‌లో భాగంగ బ్యాలెట్ బాక్సుల పని తీరును అదనపు కలెక్టర్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, పార్టీల ప్రతినిధులు డిజి సాయిలుగౌడ్ (సిపిఐ), ఎస్.వెంకట్‌రెడ్డి (సిపిఐ), వై.శంకర్‌గౌడ్ (కాంగ్రెస్), కె.యాదగిరి (బిజెపి), సిరిసాదు శంకర్ టిడిపి, బిఎస్‌పి నాయకులు, మరి కొందరు పార్టీల నాయకులు, ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగ ఓటర్ల వివరాలు ఇవే..**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల తుది ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగ 28లక్షల75వేల907మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 14,83,448మంది, మహిళలు 13,92,074మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఇక మేడ్చల్ నియోజకవర్గంలో 6,58,190మంది ఓటర్లు, మల్కాజ్‌గిరిలో 4,99,536 మంది ఓటర్లు, కుత్బుల్లాపూర్‌లో 7,12,759మంది ఓటర్లు, కూకట్‌పల్లిలో 4,71,878 మంది ఓటర్లు, ఉప్పల్‌లో 5,33,544మంది ఓటర్లు ఉన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఓటర్ల తుది జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి విడుదల చేయటం జరిగింది.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు బాలుడు ఎంపిక

**శంషాబాద్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాముని బాయి యశస్వి దేవ్ అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.దీంతో యశస్విను స్పీకర్ గడ్డ ప్రసాద్ అభినందించారు.పెద్ద గొల్కొండ మాజీ సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య,కాముని బాయి సునీత,క్రీడాకారుని తండ్రి దేవేందర్,తదితరులు గురువారం శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వెయింట్ లిఫ్టింగ్ అండర్ 17 విభాగంలో 73 కేజీల క్యాటగిరీలో పాల్గొని గోల్డ్ మోడల్ సాధించాడు. ఫిబ్రవరి12 నుంచి 17వరకు పాట్నాలో జరుగుతున్న జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక అయిన సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు.క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా మంచి ప్రోత్సాహం ఉంటుందని ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.యశస్వి దేవ్ క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రస్తుతం తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ సునీత,తెలంగాణ స్టేట్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జలపల్లి నరేందర్ కాంగ్రెస్ నాయకులు ఎకె టౌన్‌షిప్ ప్రెసిడెంట్ భాషా,పెద్ద గోల్కొండ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,రాఘవేందర్, వేణుగోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.



క్రీడాకారుని అభినందిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

## అభివృద్ధి పనులకు భూ సేకరణ కోసం రైతులతో ఆర్‌డీవో, కడా ప్రత్యేకాధికారి సమావేశం



రైతులతో మాట్లాడుతున్న ఆర్‌డీవో, కడా ప్రత్యేకాధికారి

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** కొడంగల్ అభివృద్ధికిలో భాగంగా భూ సేకరణ కోసం ఆర్‌డీవో శ్రీనివాస్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్ రైతులతో సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారు మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలోని అసైన్డ్ సర్వే నెం.19 రైతులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధిలో భాగంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణాలకు ప్రభుత్వం సేకరిస్తున్న భూ సేకరణలో భాగంగా రైతులతో చర్చించారు. భూములు కోల్పోయే రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అట్టి సర్వే నెంబర్‌లో గల భూములపై ఆధారపడి ఎన్నో ఏళ్లుగా 47 కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రభుత్వం అభివృద్ధి పేరిటా తమ భూములను తీసుకోవడం సరైంది కాదన్నారు. భూములు కోల్పోతామేమోనని రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను తీసుకోవద్దని అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఆర్ఐ శృతి, సాయిరెడ్డి, అమృతప్ప, మల్లప్ప, మల్లప్ప, అగ్గనూర్ మల్లప్ప, జంగం అంజయ్య, బసప్ప, గ్రామస్థులు బాల్‌రాజ్, దేశబాయి బాల్‌రాజ్, రమేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### మల్లారెడ్డి కళాశాలలోని మహిళా హాస్టల్

## భోజనంలో పురుగులు

### ఆందోళన చేపట్టిన విద్యార్థినీలు

**మేడ్చల్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త :** మల్లారెడ్డి కళాశాల లోని హాస్టల్ భోజనంలో పురుగులు రావడంతో విద్యా ర్థినీలు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధి మైసమ్మగూడలో గల మల్లారెడ్డి కళాశాలకు చెందిన మహిళా హాస్టల్‌లో బుధవారం రాత్రి విద్యార్థులకు వడ్డిం చిన భోజనంలో పురుగులు వచ్చాయి. దీంతో ఆగ్రహించిన విద్యార్థినీలు హాస్టల్ నిర్వహకులు తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహించి రాత్రి కళాశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘం నాయకులు అక్కడకు చేరుకుని విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. గత పది పదిహేను రోజులుగా భోజనంలో పురుగులు, కోడి ఈకలు వస్తున్నాయని, ఈ విషయం హస్టల్ నిర్వహకులకు తెలిపినా స్పందించకుండా అదే తీరుగా వండిపెడుతున్నారని విద్యార్థి నీలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కూడ అన్నంలో పురుగులు రాగా తాము భోజనం తినలేని పరిస్థితి వచ్చిం దని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నా మని పలువురు ఆరోపించారు. చెప్పినా వినకుండా పురు గుల ఆహారం పెట్టి తమ ప్రణాలతో ఆడుకుంటున్నారా అని ప్రశ్నిస్తూ చేపట్టిన విద్యార్థుల ఆందోళనతో కళాశాల ప్రాంగణం అలజడిగా మారింది. తమకు న్యాయం కావాలని అర్ధరాత్రి వరకు ఆందోళన చేసిన విద్యార్థులు ఈ విషయంలో కళాశాల యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్య బృంద సభ్యు లు, అద్యాపకులు స్పందించి విద్యార్థులకు సర్ధిచెప్పి కారకు లపై చర్యలు తీసుకుంటామని, తిరిగి ఇలాంటిపరిస్థితి రాకుండా చూసుకుంటామని హామి ఇవ్వడంతో ఆందోళ నను విరమించారు.



కళాశాలకు చెందిన హాస్టల్ భోజనంలో పురుగులు

## బార్ అసోసియేషన్ మద్దతు కోరిన జగన్



బార్ అసోసియేషన్ మద్దతు కోరుతూ పత్రం అందజేస్తున్న మల్లేపల్లి జగన్

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ (ఎస్సీ రిజర్వ్‌డ్) నుంచి పోటీ చేయాలని ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది మల్లేపల్లి జగన్ తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. పార్టీ పెద్దలతోపాటు ఇతర వర్గాల ప్రముఖులను కలుసుకుని జగన్ తన అభిలాషను వ్యక్తం చేస్తూ వారి మద్దతును కూడగట్టుకుంటున్నారు. అందులో భాగంగానే గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయశాఖ బార్ అసోషియేషన్ అధ్యక్షులు వి.రఘునాథ్‌రావు, కార్యదర్శి ఏ. పర్వత్‌రెడ్డిలతోపాటు ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకుని వారి మద్దతు కోరారు. దీంతో వారు సంపూర్ణంగా మద్దతు ప్రకటించినట్లు జగన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీఫారం తనకే దక్కుతుందన్న ధీమాను జగన్ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వామినాథ్, జాయింట్ సెక్రటరీ జీవన్‌కుమార్, సభ్యులు కృష్ణ, శంకర్, భవాని బాయి, బోనాసి రామచందర్, శ్రీనివాస్, హర్షవర్ధన్‌రావు, రాజశేఖర్, రాధాకృష్ణ, లక్ష్మయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో షబే-ఏ-మేరాజ్ను



అల్లా సూక్తులను ప్రభోదిస్తున్న మతగురువు

**ఆమనగల్లు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని జామ మసీదులో ముస్లీం సోదరులు బుధవారం రాత్రి ఇషా నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. షబే-ఏ-మేరాజ్ను పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక నఫీల్, జమాజులు నిర్వహిస్తూ ప్రత్యేక దువాలు, తహజ్జు నమాజ్‌లతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. షబే-ఏ-మేరాజ్ను పర్వది నం వేళ రాత్రి నుండి ఉదయం వరకు జాగరణ చేసి ప్రార్థనలు చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు సదర్ ఎండి మాసూమ్ నేతృత్వంలో కావలసిన ఏర్పాట్లు చేశారు. ప్రార్థనలో పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం
## పోచారం మున్సిపల్ అధికారులు



వైన్స్ షాపు యాజమానికి 2 వేల జరిమానా విధించి రసీదును అందజేస్తున్న పర్యావరణ ఇంజినీర్ వాణి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు విక్రయించిన ఎస్‌డీవీ వైన్స్ యాజమాన్యంపై రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు పోచారం మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం అమ లుపై మున్సిపల్ అధికారులు గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది అన్నోజిగూడలోని వైన్స్ షాపు తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు పెద్ద సంఖ్యలో పట్టుబడగా షాపు యాజమానిపై రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. వ్యాపారస్తులు, దుకాణాదారులు ఎవరైనా ప్లాస్టిక్‌ను వాడొద్దని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోంటామని మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, సాయితేజ, గాంధారి అశోక్, నర్సింగ్, వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రిక విడుదల



గోడ పత్రిక విడుదల చేస్తున్న బుద్దుల జంగయ్య

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 8,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గోడ పత్రికను బికెఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన దేశ వ్యాప్తంగ నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైకరిని ఎండగటేందుకే సమ్మె నిర్వహిస్గున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ సమ్మెలో అంగన్‌వాడి, ఆశ, పంచాయితీ కార్మికులు పాల్గొనాలని ఆయన సూచించారు. ఏఐటీయుసి మండల కార్యదర్శి బాలరాజు, వీరేశం, చోటేమియా, రమేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా మంచర్ల అశోక్ కుమార్ నియామకం

**శంషాబాద్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంచెర్ల అశోక్ కుమార్‌ను రంగారెడ్డి జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో సంతోషించదగిన విషమని అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాతనని అన్నారు. తనపై ఎంతఓ విశ్వాసంతో అప్పగించిన ఈ బాధ్యతలును చిత్తశుద్ధితో నిర్వర్తిసానని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సేవలను ప్రతి గ్రామానికి అందేవిధంగా వ్యవహరిస్తానని అశోక్ కుమార్ స్పష్టం చేశారు.



ఎంపీ శేషయ్య దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న పౌల్ట్రీ రైతులు

## ఘనంగా ఎంపీ శేషయ్య వర్ధంతి వేడుకలు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త) :** పౌల్ట్రీ రంగంలో విశేషంగా రాణించి ఎందరికో జీవనాధారం చూపించిన పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య 3వ వర్ధంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి సమీపంలో గల ఎంపీ శేషయ్యనగర్ కాలనీలో తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట్రావు ఆధ్వర్యంలో పలువురు పౌల్ట్రీ నిర్వహకులు శేషయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఇక్కడి ప్రాంతంలో 1980లోనే సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి ఎందరికో ఉపాధి కల్పించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం ఆయన కుమారుడు మన్నవ శరత్ మాట్లాడుతూ... నీతి నిజాయితీతో రైతుల సంక్షేమం కోసం, పౌల్ట్రీ అభివృద్ధి కోసం నిత్యం శ్రమించారని గుర్తుచేరుకున్నారు. అదేవిధంగా ఆయన లక్ష్యం, ఆశయాల కోసం ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాని ఆయనను ఆదరించినట్లు తనను కూడా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆపరేటివ్ ఛైర్మన్ రాజావరప్రసాద్, పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ, వసంతరావు, మలినేని సాంబశివరావు, మలినేని శ్రీను, మక్కపాటి మల్లేశ్వర్‌రావు, సతీష్,, నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, రఘు, కృష్ణరావు, సురేష్, కుకుట్ల సత్యనారాయణ, సంజీవరావు, ప్రభారక్, కోటేశ్వరరావు, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



బంట్వారం గ్రామ పంచాయతీలో వంట గ్యాస్ వివరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలయ్య

**బంట్వారం,ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :** గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఇందుకు కార్యదర్శీ, పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బాలయ్య సూచించారు. గురువారం మండలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించి పంచాయతీ సిబ్బందితో పలు సమస్యలపై సూచనలు చేశారు. గ్రామాల్లో తాగునీరు విద్యుత్ దీపాలు పారిశుధ్యం లాంటి సమస్యల ు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యల ు పరిష్కరించాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎలాంటి సమస్యలైనా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా విద్యుత్తు, వంటగ్యాస్ పైన వివరాలు సేకరించడం జరుగుతుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు గ్యాస్ లబ్ధిదారులన ు పరిశీలించి, త్వరలో ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలోని హరితహారం లో నాటిన మొక్కల ు, వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని వ్యాఖ్యానించారు. అవసరమైన మొక్కలకు నీటి సరఫరా, పాదుల తవ్వకాలు, గడ్డి తొలగింపు లాంటి పన ుల ు చేయాలని చెప్పారు. గ్రామాల్లో సమ స్యల పరిష్కారంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి..షాదీముబారక్ చెక్కుల పంపిణీ

-కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యలయంలో కొడంగల్ నియోజకవర్గ కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు మొత్తం 59 లక్షల 6వేల 8వందల నాలభైనాలుగు రూపాయాల చెక్కులను లబ్దిదారులకు ఎంపిపి హేమీబాయి, పీఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ, ఇంచార్జ్ తహసీల్దార్ రవితో కలిసి పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వార మహిళాలకు పెళ్లికానుకగా ప్రభుత్వం ఆర్థికసహయం చేయడంతో పేదకుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, వెంకట్‌రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, టీ కృష్ణ, మహిపాల్, కాశప్ప, నర్సింహనాయుడు, వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులు పాల్గోన్నారు.

## అద్రాస్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం



**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** అద్రాస్‌పల్లిలో ఉచిత వైద్య శిభిరం జరిగింది. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలు చేశారు. అదే విధంగ కంటి పరీక్షలతో పాటు ముక్కు, గొంతు, వరిభీజం, బీజకుట్టు, గడ్డలు, థైరాయిడ్ గడ్డలు, గర్బసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు వాటిని చూసి మందులను ఉచితంగ పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 125మందికి బిపి,షుగర్ పరీక్షలు చేయటం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి 31మందిరి రెఫర్ చేయటం జరిగిందని, వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచితగ ఆపరేషన్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్లు ఓమర్, ఆపూర్వ, శ్రీయ, కుషులు, మాజీ సర్పంచు బి.లలితనర్సింహులు, పంచాయతీ కార్యదర్శి ఉష, కారోబార్ విజయ్‌కుమార్, స్థానికులు, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, అఖిలలు పాల్గొన్నారు.

### మేడ్చల్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

**మేడ్చల్, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త :** మేడ్చల్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సహకారంతో గురువారం పట్టణంలో ఉచిత వైద్య వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో 300 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్‌రెడ్డి, సభ్యులు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.




మేడ్చల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

# క్రీడలతో దేహదారుఢ్యం, మానసికోల్లాసం

**జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్**



పాల్గొన్న జట్లు

**నందిగామ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** క్రీడలు యువకుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందించడంతో పాటు దేహదారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని ఉత్స వాన్ని ఇస్తాయని జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసా ద్‌లు స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో విక్టరీ ప్లే గ్రౌండ్లో ఎన్‌పిఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్‌లో వారు ప్రెస్ అండ్ పోలీస్ మరియు సీనియర్ విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ టీమ్ల జట్ల మధ్య క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు పొంగిపోకుండా ఓడిన వారు కుంగిపోకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపు నిచ్చారు. ఈ వేడుకల్లో ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్మనెంట్ నిర్మాహకుడు ఎంపిటిసి చంద్రపాల్‌రెడ్డి, విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బి కృష్ణ యాదవ్, ధారయాదయ్య అక్బర్ వడ్డ రమేష్‌చారి ప్రెస్ అండ్ పోలీస్ క్రీడాకారులు గోవిందు కర్ణప్ప శ్రీహరి ఎర్ర రవికుమార్ డాక్టర్ వెంకటేష్, సంతోష్‌కుమార్ సూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### విక్టరీ టోర్నమెంట్ విజేత ప్రెస్ అండ్ పోలీస్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్న శ్రీరామ్

నందిగామ మండలకేంద్రంలో గురువారం జరిగిన ఎన్‌పిఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రెస్ అండ్ పోలీస్ టీం విజయ కేతనం ఎగురవేసింది. టోర్న మెంట్లో అత్యుత్తమ బ్యాటింగ్ కనబరిచిన శ్రీరామ్ 40 పరుగులు చేసి జట్టుగెలుపునకు కీలక భూమిక పోషంచారు. ఈ టోర్నమెంట్‌లో మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా శ్రీరామ్ ఎన్నికయ్యారు. బ్యాటింగ్‌లోను బోలింగ్‌లో ను మంచి ప్రతిభ కనబరిచిన ప్రెస్ అండ్ పోలీస్ జట్టు కెప్టెన్ ఎర్ర రవికు మార్‌గౌడ్‌ను మాజీ క్రికెటర్లు సీనియర్ క్రికెటర్లు నందిగామ ప్రజాప్రతిని ధులు అభినందించారు. జట్టును గెలిపించిన కెప్టెన్ రవికుమార్ గౌడ్‌ను అభినందిస్తూ సీనియర్ పాత్రికేయుడు టోర్ర రమేష్ కన్నా ప్రత్యేకంగా అభినందిస్తూ జట్టు సభ్యులకు విందు ఇచ్చారు.



గెలుపొందిన ప్రెస్ అండ్ పోలీస్ జట్టు



ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు రమేష్‌గుప్తాకి ఫ్యాన్‌లు,ట్యూబ్‌లైట్లు అందజేస్తున్న దాతలు

## ఆర్యవైశ్య సత్రం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**కీసర,ఫిబ్రవరి8,ప్రభాతవార్త** కీసరగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సంఘం అధ్యక్షులు బెలిదె రమేష్‌గుప్తా కోరారు. గురువారం కొలగంట్ల భీమేశ్వర స్వామి గుప్తా,లీలా రవికాంత్ గుప్తాలు కలిసి సత్రంకు 10 సీలింగ్ ఫ్యాన్‌లు,10 ఎల్‌ఈడి ట్యూబ్ లైట్లు,ఎలక్ట్రిక్ మోటర్‌లను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్బంగా సంఘం తరపున రమేష్‌గుప్తా వారికి ధన్యవాదములు తెలిపారు.

## పీఎం మోడికి మద్దతు తెలపాలని విన్నపం



ప్రధానమంత్రి నరేంద్రమోడికి మద్దతు తెలపాలని విన్నపం చేస్తున్న ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి

**కీసర,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడికి మూడోసారి ప్రధానమంత్రి కావడానికి మద్దతు తెలపాలని గురువారం ప్రవాసా ఇంఛార్జి,బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి కీసరలోని ప్రముఖ వ్యక్తులను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజు, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు చిక్కుడు సత్యనారాయణ, నాయకులు శేఖర్ ముదిరాజు, రామ్, నర్సింహములు చారీ, చంద్రమౌళి, పెద్దులు, ఆంజనేయులు, కార్యరకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'గృహజ్యోతి'కి దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఈనెల 9 నుంచి 12వ తేదీవరకు గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్)కి జహీరాబాద్ పట్టణ ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రజలు దరఖాస్తుతో పాటు కరెంటు సర్వీస్ నంబరు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్‌లను అందచేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులో ఇటీవల ప్రజాపాలనలో అందచేసిన దరఖాస్తు నంబరును జోడించాలన్నారు. ఉదయం 10 గంటల ఉంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలు తమ ధరఖాస్తులను విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసన కౌంటర్‌లలో అందచేయాలన్నారు.



రాజకీయ పార్టీలతో సమావేశమై నూతన ఓటర్ల జాబితాను ప్రకటించిన ఇఆర్‌ఓ సూరజ్‌కుమార్

## నూతన ఓటర్ల జాబితా ప్రకటించిన ఇఆర్ఓ

**కందుకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నూతన ఓటర్ల జాబితాను నియోజనవర్గం ఇఆర్‌ఓ, కందుకూరు అర్డీఓ సూరజ్‌కుమార్ గురువారం ప్రకటించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల అధికారుల సూచనమేరకు ఇటీవల నూతన ఓర్లనమోదు, చేర్పులు మార్పులు జరుగినట్లు తెలిపారు. అనంతరం ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఇఆర్‌ఓ తెలిపారు. గురువారం అర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రత్యేక సమావేశంలో జాబితాను ప్రకటించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో మహేశ్వరం నియోజకవర్గం 50 పరిదిలో 511 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా 546577 మంది ఓటర్లు ఉన్నారన్నారు. సవరణల అనంతరం ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 555976 ఓటర్లు నమోదైనారని తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 284913 కాగ స్త్రీలు 270996 ఓటర్లు ఉన్నారన్నారు. ట్రాన్స్ జెండర్‌లు 69 మంది ఓటర్లుగా నమోదైనారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్‌లు 511 కాగ ప్రజలనుండి అందిన విజ్ఞప్తిమేరకు అదనంగా 31 పోలింగ్ స్టేషన్‌లను కొత్తగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

### సీఐ గోవర్ధనగిరికి భజరంగ్‌దళ్ నాయకుల సన్మానం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌సె ్పక్టర్‌గా బాధ్యతలు చేపటి ్టన జి.గోవర్ధనగిరిని భజరంగ్‌దళ్ నాయకులు కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో భజరంగ్‌దళ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు-విశ్వహిందూపరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఐ గోవర్ధనగిరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు భజరంగ్‌దళ్ సేవా సంస్థ సభ్యులు ఉన్నారు.



సిఐ గోవర్ధనగిరిని సన్మానిస్తున్న చంద్రశేఖర్ తదితరులు

## మాజీ ఎమ్మెల్యేకు మతిభ్రమించింది .!




సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

**తాండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మతిభ్రమించిందని, ఓటమిని జీర్ణించుకోలేకే కాంగ్రెస్ పార్టీపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని పలు వురు కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. గురువారం తాండూ రులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ రవిగౌడ్ తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన విమర్శలను ఖండించారు.

గత ఐదేళ్లుగా రోహిత్‌రెడ్డి తాండూరు ప్రాంతంతలో చేసిన అభివృద్ది ఏమి లేదని అన్నారు. కోట్లాధి రూపాయల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించడం సిగ్గుచేటని మండిపడ్డారు. నిధులు లేకుండా ప్రొసిడింగ్‌లను తీసుకువచ్చి కాంట్రాక్టర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఆ జీఓలు చిత్తుకాగితాలతో సమా నమని అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తరువాత ఏడాది కాలం ఎన్నికల కోడ్ అని, ఆతరువాత రెండేళ్లు కరోనా అం టూ ప్రజలను మభ్యపెట్టారని.. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను తన ఐదేళ్ల పాలనలో కూడా పూర్తిచే యడం చేతకాని దద్దమ్మ రోహిత్‌రెడ్డి అంటూ ఘాటుగా విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో సీఆర్, ఎస్డీఎఫ్, డీఎంఎఫ్టీ నిధులతో ఎక్కడ అభివృద్ధి చేశారంటూ ప్రశ్నించారు. రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ఫేక్ జీఓలపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ సవాల్‌కు ప్రతి సవాల్ విసిరా రు. ప్రజాభిమానంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదని అన్నారు. కాంగ్రెస్‌పై లేని పోనీ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనా ర్ధన్‌రెడ్డి, సర్దార్‌ఖాన్, కొమ్ముగోపాల్‌రెడ్డి, బాతుల వెం కటేశం తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble XXIV Addl. Chief Judge, City Civil Courts,At Hyderabad
O.S. No. 24 of 2024

Between:
Gayatri Devi Upadhyay & Others ... Plaintiffs
AND
All Concerned & Others .... Defendants

Notice is hereby issued pursuant to the order dated 20.1.2024 of the Hon'ble XIV AdditionalChiefJudge, City Civil Courts at Hyderabad inO.S. No. 24of 2024 filed by Gayatri Devi Upadhyay and OthersagainstAll Concernedand others seeking relief ofDeclaration as legal heirs of Late. Jawarilal Upadhyay in respect of Schedule of Properties as mentioned below. The Hon'ble court was pleased to order notice to the general public / interested persons in respect of the said Suit Schedule Propertiesmentioned below to raise their objections if any, in granting legal heir declaration in favour of Plaintiffs whoare successors in interest / legal heirs of Late. Jawarilal Upadhyay by the next date of hearing i.e. on 01.03.2024and failing which, their right / objection shall stand forfeited and the matter shall be decided by the Hon'ble Court exparte.

SCHEDULE OF PROPERTIES

Schedule Property - F: All the property bearing Plot No.77, admeasuring 733.95 Sq.yards or 631.5 Sq.meters, situated in Sy.Nos. 276/P, 285/P, 287/P situated at Pedda Shapur Village, Shamshabad Mandal, Ranga Reddy Dist, Telangana bounded as follows:- North :Plot No.76, South : Plot No.78, East :Neighbours Land, West :33'-0" Wide Road

Schedule Property - G: All the property bearing Plot No.97/301, Plot No.98/300, Plot No.99/333, admeasuring 934 Sq.yards or 780.91 Sq.meters, in various Sy.Nos. situated at "PRAMUKH ENCLAVE", Devatha Bowli Village, Thondpally Gram Panchayat, Shamshabad Mandal, Ranga Reddy Dist, Telangana. bounded as follows:- North : Plot No.18, South:Neighbours Land, East : 33" Wide Road, West: Plot No.94, 95, 96

Schedule Property - H: All the property bearing Plot No.12, admeasuring 482.53 Sq.yards or 403.4 Sq.meters, in Sy.Nos. 65, 66, 67 & 68 situated at "ROYAL COLONY" Kishanguda village, Shamshabad Mandal, Ranga.Reddy District, Telangana bounded as follows:- North :Plot No.11, South: Neighbours Land, East : 50'-0" Wide Road, West:Plot No.7

Schedule Property - I: All the property bearing Plot No.340, admeasuring 200 Sq.yards or 167.23 Sq.meters, in Sy.Nos.68 situated at "ADI SHAKTHI NAGAR-II", Majeedpur village, Hayathnagar Mandal, Ranga.Reddy Dist, Telangana bounded as follows:- North : Plot No.357, South : 33"-0" Wide Road, East : Plot No.329, West : Plot No.341

Schedule Property - K: All that part and parcel of Land bearing Sy.No.124/A, admeasuring Ac.0-26gts and Sy.No.124/AA admeasuring Ac.0-13gts total admeasuring Ac.0-39gts situated at Injapur village, Hayathnagar Mandal, Ranga Reddy Dist, Telangana bounded as follows:-North : Agricultural Land of Bokka Yadi Reddy, South : Sy.No.126 of Govt Land, East : Road, West : Sy.No.126 of Govt Land.

Sd/-NIKHIL KHADKIKAR
POOJA KASHIKAR, SAKSHAM GOGIA
Advocates, (Counsel for Plaintiffs)
#5-1-941 to 947, Street No. 16, Jambagh, Hyderabad - 500012. Contact No. 9666985926



చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యనారాయణ కాలనీ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి

## సత్యనారాయణ కాలనీ అధ్యక్షులుగా మధుసూధన్‌రెడ్డి

**కీసర,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ అధ్యక్షులుగా మధుసూధన్‌రెడ్డిని కాలనీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిని, బిఆర్ఎస్ నాయకులు కౌకుట్ల రాహుల్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్య క్షులు కాలనీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. కాలనీ అభివృద్ధికి ఉత్సా హంగా పనిచేయాలని కోరారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగరాజు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి, పేదల అభివృద్ధి, రైతుల సాధికారత బిజేపితోనే సాధ్యం

మాజీ యంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



తట్టెపల్లిలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**పెద్దేముల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి, పేదల అభివృద్ధి, రైతుల సాధికారత బిజేపితోనే సాధ్యమని చెవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుదవారం రాత్రి పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లిలో బిజేపి నాయకులతో కలిసి పల్లెనిద్ర చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. అయోధ్య నుంచి తీసుకొచ్చిన శ్రీరాముని ప్రసాదాన్ని ఇంటింటికి వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ యంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మోడి ప్రభుత్వంలో జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటి, వందే భారత్ రైళ్ళు ఇలా తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు. మరోసారి బిజేపికి అవకాశం ఇస్తే రాబోయే ఐదేళ్ళలో వేయి సంవత్సరాలకు గుర్తుండిపోయే పాలనను అందిస్తారని అన్నారు. గత పదేళ్ళ కాలంలో మోడి నాయకత్వంలో దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నారు. సుస్థిర పాలన, దేశాభివృద్ధి మోడితోనే సాధ్యమని స్పష్టంచేశారు. మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ఇంటింటికి తీసుకెళ్ళే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన ఘనత మాజీ సిఎం కేసిఆర్‌కే దక్కిందని ఆరోపించారు. ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా చేసిన కేసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠమే చెప్పారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి యు.రమేష్‌కుమార్, మండలపార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్, బంటారం భద్రేశ్వర్, మల్లేష్ యాదవ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జివిలో ఉత్సాహంగా ఇంటర్నల్ హకేతోన్




ఫణికె అతర్వను సన్మానిస్తున్న డైరక్టర్ కృష్ణారెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో గురువారం ఇంటర్నల్ హాకేతోన్ ఉత్సాహంగా జరిగింది. ఎస్ఏటి ఇన్ఫోటెక్ సంస్థ డైరక్టర్ ఫణికె అతర్వ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఎస్ఏపీలో బిజినెస్ టెక్నాలజీ ఫ్లాట్‌ఫారమ్ (వ్యాపార సాంకేతికత వేదిక) అనే కొత్త టూల్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఎస్ఏపీ-బిటిపి అనేది క్లౌడ్‌లోని ఎస్ఏపీ అప్లికేషన్ కోసం ఆప్టిమైజ్ చేయబడిన ఇన్నోవేషన్ ఫ్లాట్‌ఫారమ్ అన్నారు. ఎస్ఏపీ బిజినెస్ టెక్నాలజీ ఫ్లాట్‌ఫారమ్‌లో ఇంటర్నల్ హ్యాకథాన్‌కు రిసోర్స్ పర్సన్-కమ్-చీఫ్ గెస్ట్‌గా వ్యవహరించాలని కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో 80 విదిహరతులు పాల్గొన్నారని ఐఐఐసి కన్వీనర్ డాక్టర్ జి.జనార్ధనరాజు పేర్కొన్నారు. ఈసందర్భంగా అతిధి ఫనికె అరత్వను శాలువాతో సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. ఈకార్యక్రమంలో డైరక్టర్ సివి.క్రిష్ణారెడ్డి, ఐఐఐసీ కన్వీనర్ జి.జనార్ధనరాజు, హెచ్ఓడి-సీఎస్ఇ డాక్టర్ కె.రామేశ్వరయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో బిజెపి గావ్ చలో ఘర్ చలో

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ తలపెట్టిన గావ్ చలో ఘర్ చలో కార్యక్రమాన్ని గురువారం మండలంలోని తాళ్లపల్లిలో రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని కీ ఓటర్లను వారి వారి స్వగృహాలలో కలుసకుని కుటుంబ సభ్యులతో కలిసి చాయ్ తాగి కులాసాగా పార్టీ విషయమై చర్చించారు. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి, వరి పొలంలో నాట్లు వేసి పంటల పరిస్థితిపై రైతు లను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి తెలంగాణ రాష్ట్రానికి అంది స్తున్న ప్రధాన మంత్రి కిసాన్ నిధి, ప్రధన మంత్రి ఉజ్వల్ యోజన, ఆయు ష్మాన్ భారత్, ప్రధన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి ముద్ర యోజన డిజిటల్ ఇండియా, ఉచిత బియ్యం పంపిణి, ఉచిత గ్యాస్ పంపిణి తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సాయి తేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ గుర్రం అజయ్, బిజెవైఎం జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ ప్రమోద్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సూర్య నాయక్, బూత్ అధ్య క్షులు ఆంజనేయులు, వార్డు సభ్యులు మణికంఠ, వెంకన్న, సత్తన్న, శ్రీధర్, దత్తు గౌడ్, వెంకటేశం, సత్యనారాయణ, పిఎంఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, గుణాకర్, చిన్న, నల్ల సాయి కిరణ్, తాలెల్మ రాము, వెంకట్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాల అనుమతులపై అధికారులు జాగ్రత్తలు పాటించాలి

-పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలి
-మేడ్చల్ నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరు: జడ్పీచైర్మన్
-అక్రమ కట్టడాలను ఉపేక్షిస్తే కఠిన చర్యలు: ఎంపిపి




ఘట్‌కేసర్ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి సుదర ్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న పారిశుద్య నిర్మూలన కార్యక్రమంలో అధికారులు శ్రద్ధ వహించి ప్రజలను భాగస్వాములను చేయాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసభకు జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో నిర్మాణాలకు తగిన అనుమతి ఇచ్చి నిబంధనలను పాటించాలన్నారు. కళాశాల, హస్టల్ పరిసరాల్లో ఎక్సైజ్ అధికారు లు దాడి చేసి గంజాయి, మాధకద్రవ్యాలను అరికట్టాలని సూచించారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందని గ్రామపంచాయతీకి పది లక్షల చొప్పున ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. అసైనీ, సీలింగ్, ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలను కూల్చీవేసే సమయంలో రెవెన్యూ అధికారులు, కార్యదర్శులు జిఓ 58, 59 ద్వారా క్రమబద్ధీకరణ చేశారా లేదా అనే విషయం తెలుసుకొని ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణాలకు 14 శాతం ఫీజు చెల్లిస్తే అనుమతులు ఇస్తున్నారని న్యాయసలహా తీసుకొని ఏలాంటి వివాదాలు లేని వెంచర్‌లో స్థలాలకు అనుమతులు జారీ చేయాలన్నారు. ఘణాపూర్ ఫకీర్‌టెక్యాలో సర్వేనంబర్ 1107లోని ప్రభుత్వ భూమిలో నిర్మించుకొని జిఓ 58 కింద క్రమబద్ధీకరణ చేసుకున్న పేదల ఇంటిని కూల్చీవేశారని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకులు సకాలంలో శుభ్రం చేసి మిషన్ భగీరథ కింద ప్రజలకు నీటిని సక్రమంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సమావేశానికి రాకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి నివారణకు చర్యలు తీసుకోవాలని, కరెంట్ స్తంభాలు అవసరమైన చోట్ల వేయాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాల విషయంలో కార్యదర్శులు జాగ్రత్తగా వ్యవహరించాలని లేకుంటే బాధ్యులు అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎంపిడిఓ వై.అరుణ, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిఓ బి.నందకిషోర్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణి, మలిపెద్ది వెంకట్‌రాంరెడ్డి, నిరుడి రామారావు, కందుల సరళ, బొడ్డు వినోద, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, వ్యవసాయాధికారి ఎం.ఎ.బాసిత్, ఎంఇఓ శశిధర్, విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, గిర్దావర్ పద్మనాభాచారీ, ఎక్సైజ్ ఎస్ఐ పురుషోత ంరెడ్డి, ఏఇలు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరిణి, శ్యామ్‌యెల్, జగపతి, డిఆర్‌డిఏ ఎపిఎం తావుర్యానాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మూడోసారి బీజేపీదే అధికారం

### డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించి మూడోసారి కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ సీనియర్ నాయకులు, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటకు వచ్చిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యా లయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్య కర్తలు, నాయకులు వివరించాలని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ భారత దేశపు గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని వివరించారు. బడుగు, బలహీన, పేద వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, నాయకులు బందల శ్రావణ్ కుమార్, అనిల్, విజయ్ కుమార్, సుభాష్, అంజయ్య పాల్గొన్నారు.

## అంతారం పాఠశాలలో స్వయం పాలన

**మునిపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని అంతారం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. డీఈఓగా సిరాజ్, ఎంఈఓగా అభిలాష్, కాంప్లెక్స్ హెచ్ఎంగా అరవింద్, ప్రధానోపాధ్యాయులుగా శరత్‌కుమార్, ఉపాధ్యాయులుగా జయశ్రీ, అర్చన, గీతాంజలి, అక్షిత, శ్రావణి, సందీప్, మానస, అరుణ్ కుమార్, రిషిలు వ్యవహరించారు. ఉపాధ్యాయులగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, ఉపాధ్యాయులు రమేష్, సుజాత, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు పరశురాం తదితరులు అభినందించారు.

## 10న టేక్మాల్‌లో ఉచిత వైద్య శిబిరం

**టేక్మాల్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదీన టేక్మాల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పాపన్నపేట వెంకటేశ్వర హస్పిటల్ నిర్వా హకులు తెలిపారు. టేక్మాల్ గాంధీభవన్‌లో నిర్వహించే వైద్య శిబిరంలో కంటీ, ఆర్థోపెడిక్, (ఎముకల) వస్తారని మండల అవసరమైన ప్రజలందరు వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి రక్త,మూత్ర కంటీ వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. ఈశిబిరాన్ని సద్వినియోగ పర్చుకో వాలన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-తహసీల్దార్, ప్రత్యేక అధికారి గౌరీ వాత్సల్య

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ప్రజలు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమీన్‌పూర్ తహశీల్దార్, కిష్టారెడ్డిపేట గ్రామం ప్రత్యేక అధికారి గౌరీ వాత్సల్య తెలిపారు. గురువారం అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో శానిటరీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి బలరాం ఆధ్వర్యంలో ప్రత్యేక శనిటేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ తహశీల్దార్, కిష్టారెడ్డి పేట గ్రామం ప్రత్యేక అధికారి గౌరీ వాత్సల్య పాల్గొని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి రోడ్డుకు ఇరువైపులా చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గౌరీ వాత్సల్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కమలంపల్లిలో మహిళల శ్రమదానం

**మునిపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మంపల్లి గ్రామంలో గురువారం మహిళలు శ్రమదానం చేశారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన గురువారం గ్రామంలోని వీధులలో పంచాయితీ కార్యదర్శి శివకుమారి, రెవిన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జ్యోతిలతో కలిసి గ్రామ మహిళలు శ్రమదానం చేశారు.

## రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చండి గ్రామానికి చెందిన గంటన్నగారి విజయలక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విష యం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త గురువారం గ్రామానికి చేరుకొని వారి కుటుంబీకులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా సికింద్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చేగూరి నరేందర్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం జరిగింది. అతడికి మహేష్‌గుప్త రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉమ అనిల్ ప్రసాద్‌రెడ్డి, నాయకులు ఎం. నవీన్, ముత్యంరెడ్డి, రామచంద్రంగౌడ్, వెంకటేశ్వరరావు, చేగూరి కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## పండరిపూర్‌కు నాగల్‌గిద్ద భక్తుల పాదయాత్ర

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి మహారాష్ట్ర లోని పండరిపూర్ క్షేత్రానికి గురువారం భక్తులు పాదయాత్రగా బయలు దేరారు. అంబాదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తులు పండరినాథుడిని స్మరిస్తూ పాదయాత్రగా పయనమయ్యారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసి సిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పట్లోళ్ల, మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ కుమార్ శెట్కార్‌లు పాద యాత్ర చేస్తున్నవారికి వీడ్కోలుపలికారు. పాదయాత్రలో నాగల్‌గిద్ద గ్రామస్థుల తోపాటు పరిసర గ్రామాలకు చెందిన 500మంది భక్తులు పయనమయ్యారు.

## కందిలో మహిళల శ్రమదానం

**కంది, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం మహిళలు శ్రమదానం చేశారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం మహిళా అధికారులు గ్రామ మహిళలతో కలిసి గ్రామంలోని వీధులను పరిశుభ్రం చేశారు. తమ ఆరోగ్యాలు పదిలంగా ఉండేందుకు విధిగా ఎవరికి వారు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న అవసరం ఉందని గ్రామ ప్రత్యేక అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు.

## నూతన సిఐకి సన్మానం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సదాశివపేట సిఐగా బాధ్యతలు స్వీకరించిన బాలస్వామిని గురువారం ఎంఆర్ఎఫ్ కెపిఎస్ అధ్యక్షులు కొత్త గొట్ట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. పోలీసు ఠాణాలో బాలస్వామిని మర్యాద పూర్వకంగా కలుసు కుని సన్మానిం చారు. కార్యక్రమంలో రాములు గౌడ్, కడల ఆంజనేయులు, కార్తీక్, వెంకన్న, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారాయణపూర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం..ఎఇ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** లక్ష్మాపూర్ 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నారాయణపూర్‌లో 11కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని అలియాబాద్ విద్యుత్ ఎఇ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మూడుచింతలపల్లి మండల పరిధిలోని నారాయణపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో చెట్ల నుంచి కొమ్మల తొలగించెందుకు పనులు జరుగునున్నందున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నారాయపూర్ గ్రామంలో ఇళ్ల కనెక్షన్స్‌తో పాటు వ్యవసాయ కనెక్షన్స్‌కు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## డిపిఆర్‌ఓగా బాధ్యతలు నిర్వహించిన ఎపిఆర్ఓ కిరణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ

### మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి ఎపిఆర్ఓడ్రిపిఆర్ఓగా నాగాంజలి నియామకం..ఉత్తర్వులు జారీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిపిఆర్ఓగా బాధ్యతలు నిర్వహించిన ఎపిఆర్ఓ జె.కిరణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. గురువారం ఆయన మేడ్చల్ జిల్లా నుంచి రిలీవ్ అయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో డిపిఆర్ఓగ విధినిర్వాహణలో చేరటానికి వెళ్లారు. ఇక మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి ఎపిఆర్ఓ/డిపిఆర్ఓగా బి.నాగాంజలి (డిఇఐఇ) కొత్త వారు వచ్చె వరకు ఆమె బాధ్యతలు నిర్వహించటానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే డిపిఆర్ఓగా విధులు నిర్వహించిన జె.కిరణ్‌కుమార్ బదిలీ ఉత్తర్వులు జారీ అయిన వెంటనే ఆయన బదిలీ కావటంతో నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## నర్సరీని పరిశీలించి జడ్పీ సీఈఓ

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గురువారం జిల్లా పరిషత్ సిఈఓ ఎల్లయ్య మండలంలోని హుసెళ్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పంచా యతీలోని నర్సరీని డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శి నాగభూషణంతోకలిసి పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలుతీసుకోవాలని సీఈఓ ఎల్లయ్య పంచాయతీల బాధ్యు లకు సూచించారు. నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగేలా చూడాలని, గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం : జడ్‌పిటిసి స్వప్నభాస్కర్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అభి వృద్ధి పనులు చేపడుతున్నట్లు జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్ పేర్కొన్నారు. గురువారం న్యాల్‌కల్‌లోని ఎస్సీ కాలనీలో 5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడంతో పాటు పేద లకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మఠం శివశంకరయ్యస్వామి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సున్నపు సత్యనారాయణ, వార్డు మాజీ సభ్యులు సుమిత్రమ్మ, బలప్ప, బస్వరాజ్, మైనార్టీ సెల్ నాయకులు మక్సూద్, ఇసాం పటేల్, నాయకులు ప్రభు, బసయ్యస్వామి, శివరాజ్, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, ముస్తఫా, ధన్యప్ప, నెహ్రూ, నర్సింలు, ఏసయ్య, కుద్దుస్ పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రాములు

**పాపన్నపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా బి.రాములును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్త ర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా నియామకం అయిన రాము లను పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా రాములు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై, నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి తన వంతు సేవలు అందిస్తానన్నారు.

## మహాలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ మహాలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్లు పొందాలని కొల్చారం ఎంపీడీవో గంగుల గణేష్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీవో లక్ష్మీ నర్సింలులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంతో పాటు అంసానిపల్లి, పోతిరెడ్డిపల్లి, చిన్న ఘనపూర్ తదితర గ్రామాల్లో ముమ్మరంగా మహాలోఈ్మ పథకానికి సంబం ధించి అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీవో లక్ష్మీనర్సింలులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మీ పథకానికి సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహిస్తు న్నామని, అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో మైపాల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు అంజయ్య, శ్రీదేవి, కారోబార్ వడ్ల ప్రభాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**కొల్చారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మండలంలో ప్రత్యేక పారిశుధ్య వారోత్స వాల్లో భాగంగా పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కొల్చారం ఎంపీడీవో గణేష్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గ్రామ పంచాయితీల్లో పారిశుధ్య పనులు ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని పనులు చేస్తున్నారని ఎంపీడీవో గణేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, గ్రామ కార్యదర్శి, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**కొల్చారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-2 విజేతలకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-2 ఛాంపియన్‌గా రంజిత్ వారియర్ జట్టు నిలిచింది. రన్నర్స్‌గా డీపీజీ డామినేటర్స్ జట్టు నిలిచింది. విజేత జట్లకు బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ సిద్ధిరాములు, గ్రామస్తులు నంగునూరి శంకర్, పూలబోయిన సిద్ధిరాములు, నర్సింలు, సాయిని మహిపాల్, కొమ్ముల సరేష్‌గౌడ్, ధర్మవీర్‌గౌడ్, గడ్డమీది బ్రహ్మం, సాలె సత్యనారాయణ, వడ్ల భాను, పూలబోయిన దుర్గేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు మండల కేంద్రంలో సమావేశమైన సంత్‌సేవాలాల్ మహరాజ్ అభిమాన సంఘాల ప్రతినిధులు

## సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

**కందుకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని గిరిజనుల అరాధ్యమూర్తి సంత్ సేవాలాల్ మహరాజ్ అయన జన్మదినోత్స వం ఫిబ్రవరి రోజున జయంతి ఉత్స వాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రాఘురాం రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భీంలాల్ పవార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15 నిర్వహించ తలపెట్టిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన అద్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు మాట్లాడుతు గిరిజనుల అత్మగౌరవాన్ని నిలు పుతు వారి హక్కుల సాదనకై పోరాడిన సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈకార్యక్రమంలో వివిద గ్రామాల నుండి తరలివచ్చిన గిరిజనులతో పాటు నాయకులు రాజునాయక్, బాలునాయక్, మోహన్ నాయక్, రవినాయక్, భాస్కర్ నాయక్, జన్సీ లాల్‌నాయక్, భజ్జునాయక్, శంకర్‌నాయక్, నరేందర్‌నా యక్, విస్లావత్ శ్రీనునాయక్, రమేష్ నాయక్, ఉపేందర్‌నాయక్, చత్రు నాయక్, మల్లేష్‌నాయక్, బిక్కు నాయక్, దేవిసింఘ్‌నాయక్, తదిత రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి 16 వరకు పంచవటి క్షేత్రంలో మహోత్సవాలు

14న వసంతపంచమి..15న వెంకటేశ్వరస్వామి కళ్యాణం..16న రథసప్తమి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మంజీరా నది తీరంలోని పంచవటి క్షేత్రం ఉత్స వాలకు (వసంత పంచమి, రథ సప్తమి, వెంకటేశ్వర కళ్యాణం) ముస్తాబయింది. ఈనెల 14న వసంత పంచమిని పురస్కరించుకుని పంచవటి క్షేత్రంలో 9 నుంచి 16వ తేదీవరకు ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14న ఉద యం 10 గంటలకు మహా గంగాపూ, బోనాల ఊరేగింపు, సామూహిక అక్షరాబ్యాసం, అమ్మవారికి అభిషేకాలు, సరస్వతీయాగం, 15న ఉదయం 11.30 గంటలకు డోలారోహణం, వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్స వం, 16న రథ సప్తమి, రథోత్స వం నిర్వహించనున్నట్లు కాశీనాథ్ బాబ పేర్కొన్నారు. ఉత్స వాలకు 63 గ్రామాల నుంచి బోనాల ఊరేగింపు, 16 గ్రామాల నుంచి పాదయాత్రగా పల్లకిసేవ ఊరేగింపు ఉంటాయన్నారు. ఉత్స వాలకు తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని, సూర్యభగవానుడిని, వెం కటేశ్వర స్వామి, సాయి బాబా, గంగామాతలను దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబా పేర్కొన్నారు.

## మాఘ అమావాస్యకు ముస్తాబైన సంగమేశ్వర దేవాలయం

**మనూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలోని శ్రీసంగమేశ్వరస్వామి దేవాలయం ఈ నెల 9న నిర్వహించే మాఘ అమా వాస్యను పురస్కరించుకుని ముస్తాబయింది. ఆయా ప్రాంతాలనుంచి భక్తులు ఆలయానికి రాత్రి వరకు చేరుకుని శుక్రవారం పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి తెల్లవార్లు ఆలయ పరిసరాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేవాలయం మంజీర నది ఒడ్డును ఉండటం, నదిఉత్తరం నుంచి దక్షిణానికి ప్రవహిస్తూ ఉండటం ఇక్కడ గమనార్హం. మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తే మోక్షం లభి స్తుందని భక్తుల నమ్మకం. భక్తులకు అన్నదానం ఏర్పాట్లుచేశామని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

-జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గచ్చిబౌలి జోనల్ కమిషనర్ స్నేహాశబరీష్‌ను వినతిచేశారు. గురువారం ఆమె స్నేహాశబరీష్‌ను కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ శ్రీనివాస్‌నగర్ కాలనీలో హిందూ శ్మశానవాటికలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు (ముఖద్వారం, వెయిటింగ్ హాల్, షెడ్లు, శివ, కాటికాపరి విగ్రహాలు, నాయీబ్రాహ్మణ, రజక సంఘం వారికి గదులు, సీసీరోడ్డు, బోర్‌వెల్, గేటు, వాల్‌పెయింటింగ్, ఎలక్ట్రికల్ బర్నింగ్ ప్లాటుఫామ్, నార్మల్ ప్లాటుఫామ్, సీసీ రోడ్డు పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.

## పేదింటి ఆడపడుచుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని మద్ది కుంట గ్రామానికి చెందిన పేదింటి అడపడుచు వివాహానికి మన సమాజం ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్‌స్వామి పుస్తెలు, మెట్టెలను గురువారం అందచేశారు. పుస్తెమెట్టెలు, చీరలు అందుకున్న పేదింటి కటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయని జంగం మహేష్ స్వామి పేర్కొన్నారు. మన సమాజం ఫౌం డేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. సంపత్‌కుమార్, సందీప్ కుమార్, విఘ్నేశ్వర్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామ శివారులోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల,కళాశాలలో 2024- 25 విద్యాసంవత్స రంలో విద్యను అందుకునేందుకు విద్యార్థుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌లు జె రాములు, కేఎస్ జమీల్‌లు వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతి, 6,7,8 తరగతుల్లో మైనార్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను, ఇంటీర్మడియట్ మొదటి సంవత్స రంలో ఎంపిసి, బైపిసి గ్రూపులలో విద్యను ఆర్జించేందుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 15వతేదీవరకు ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. 5వ తరగతిలో మైనార్టీలకు 51 సీట్లు, క్రిస్టియన్‌లకు 5, జైన్, రార్సి, బుద్దులు, సిక్కులులకు 4 సీట్లు, నాన్ మైనార్టీ విద్యార్థులకు 20 సీట్లు (బిసిలకు 10, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, ఓసిలకు 2) కేటాయించి నట్లు వివరించారు. విద్యార్థులు తమ ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో లేదా టిఎంఆర్‌ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వార లేదా నేరుగా పాఠశాల, కళాశాలల్లో దర ఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## 11 నుంచి ఇమామ్ దర్గా ఉత్సవాలు

-కరపత్రాన్ని ఆవిష్కరించిన నిర్వాహకులు

**ఝరాసంగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర గ్రామం లోని పురాతన స్వయంభూవుగా వెలిసిన హజరత్ షానురే ఇమామ్ దర్గా ఉత్సా వాలు ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఉత్స వ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సర్కారీ గంధం, సోమవారం దీపా రాధన, సంగీత కళాకారులచే కవాలి కార్యక్రమాలు రెండు రోజులు నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు కోట ఆశన్న, రమేష్ పాటిల్, నాగన్న పాటిల్, చాకలి శ్రీనివాస్, దత్తు స్వామి, ఖదీర్, యాదుల్, వడ్ల నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి..**

ఫెర్టీ9తమవరంగల్‌కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతో సంతానోత్పత్తి సంరక్షణలో మహోన్నత యుగంలోకి అడుగుపెట్టడి. ఈ చారిత్రాత్మక పరివర్తన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు మరియు సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాలను అందించడంపై దృష్టి సారించిన అధునాతన సేవలను మిళితం చేస్తుంది. ఈ ప్రాంతంలో పునరుత్పత్తి వైద్య విదానాన్ని మార్చడంలో ఒక మైలురాయిగా ఇదినిలిచింది.